


మీ ఆనందము
ఎంత గొప్పదగును
**అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత**

# ప్రథమ అధ్యక్షత్వమందు మొదటి సలహాదారులు

మనకు ఆజ్ఞలనిచ్చుటలో దేవుని యొక్క ఉద్దేశ్యము మనల్ని దీవించుట. ఆయన మనకు తన వరములన్నిటికంటే మిక్కిలి గొప్పదైన, నిత్య జీవమును ఇవ్వాలని కోరుచున్నారు (సి మరియు ని 14:7 చూడుము). సిలెస్టియల్ రాజ్యములో కుటుంబాలతో శాశ్వతంగా ఆయనతో జీవించు వరమును పొందటానికి, మనము ఆ రాజ్యము యొక్క చట్టములను తప్పనిసరిగా జీవించగలగాలి (సి మరియు ని 88:22 చూడుము).

ఈ జీవితములో ఆ సామర్ధ్యమును వృద్ధి చేసుకొనటానికి మనకు సహాయపడటానికి ఆయన మనకు ఆజ్ఞలనిచ్చారు. ఆ సిద్ధపాటు ఆజ్ఞలలో ఒకటి దశమభాగము యొక్క చట్టము. ఆ చట్టమేమనగా మన ఆదాయమంతటిలో పదవ భాగమునకు మనము ప్రభువుకు ఇస్తాము. దానిని ఒక బిడ్డ కూడా గ్రహించగలిగేంత సులువైనది. పిల్లలు తాము సంపాదించిన నాణాలలో పదవ భాగము కలిగియున్న దశమభాగ కవరును బిషప్పుకివ్వటాన్ని నేను చూసాను.

పూర్తి దశమభాగము చెల్లించుట నుండి వచ్చు దీవెనలలో ఒకటి ఇంకా ఉన్నతమైన చట్టమును జీవించుటకు విశ్వాసమును వృద్ధిచేసుకొనుట. సిలెస్టియల్ రాజ్యములో జీవించుటకు, మనము తప్పనిసరిగా సమర్పణ యొక్క చట్టమును జీవించాలి. అక్కడ మనము ఏమైయున్నామో సమస్తము మరియు మనకు కలిగిన సమస్తము దేవునికి చెందినదని మనము భావించగలగాలి.

ఈ జీవితములో పూర్తి దశమభాగమును చెల్లించుట నిత్య జీవితపు వరమును పొందుటకు మనము అనుభూతి చెందవలసిన దానిని అనుభూతి చెందుటకు కనీసము మూడు విధములుగా మనల్ని సిద్ధపరచును.

మొదట, సంఘానికి మన దశమభాగములను మనము చెల్లించినప్పుడు, మన పరలోక తండ్రి మనపై దీవెనలను క్రుమ్మరించును. పూర్తి దశమభాగమును క్రమం తప్పకుండా చెల్లించిన వారెవరైనా ఇది సత్యమని తెలుసుకొంటారు. కొన్నిసార్లు ఆ దీవెనలు ఆత్మీయమైనవి మరియు కొన్నిసార్లు భౌతికమైనవి. అవి ప్రభువు కాలములో, మనకు మేలైనదని ఆయన ఎరిగిన దాని ప్రకారము ఇవ్వబడును.

ఆ దీవెనలు వచ్చినప్పుడు, మన జీవితాలలో ప్రతీ మంచికి ఆధారము దేవుడేనని మన విశ్వాసము వృద్ధిచెందును. దేవుని యొక్క సృష్టి అంతయు ఆయనదే అను సత్యమును సమర్పణ స్పష్టముగా గుర్తించునని చూచుట సులభమగును. ఆయన మనకిదివరకే ఇచ్చిన దానిలో 10 శాతమును మాత్రమే ఆయన అడుగుచున్నారని కృతజ్ఞతను అనుభూతిచెందునట్లుగా చేయును. దానిప్రకారము జీవించమని మనము అడగబడినప్పుడు సమర్పణ యొక్క చట్టమును జీవించుటకు మనము సరిగా సిద్ధపడియుంటాము.

రెండవది, క్రమం తప్పకుండా పూర్తి దశమభాగమును చెల్లించిన మనమందరము, మనకు, మన కుటుంబాలకు అవసరమైన దాని కొరకు దేవునిని అడుగుటకు గొప్ప

ఆత్మవిశ్వాసమును అనుభూతిచెందుతాము. మన దశమభాగములు చెల్లించుటకు మన నిబంధనకు మనము విశ్వాసముగా ఉన్నప్పుడు మనము పొందగల దానికంటె గొప్ప దీవెనలను ఆయన వాగ్దానమిచ్చారు (మలాకీ 3:10 చూడుము). దశమభాగము యొక్క గొప్ప దీవెనలలో ఒకటి, మన భవిష్యత్తు మనకొరకు కలిగియున్నదానియందు ఆత్మవిశ్వాసము కలిగియుండుట. మన పరిస్థితులు ఏవైనప్పటికిని, పనులన్నీ సవ్యంగా జరుగుతాయి. మన వాగ్దానములను మనము పాటించినప్పుడు, ఆయన తనవి నిలుపుకొంటారు. పూర్తి దశమ భాగమును చెల్లించుట వలన కలిగే గొప్ప దీవెనలలో ఒకటి సమాధానకరమైన భావన. దశమ భాగము ఆజ్ఞను పాటించిన వారు సమాధానము యొక్క దీవెన వాస్తవమైనదని మరియు ప్రశస్తమైనదని సాక్ష్యమివ్వగలరు.

మూడవది, దశమ భాగము చెల్లించువారు, దేవునియందు మరియు దేవుని యొక్క పిల్లలందరిపట్ల వారి ప్రేమ వృద్ధి చెందుటను అనుభూతిచెందుతారు. ఆ వృద్ధిచెందిన ప్రేమ ఈ ప్రపంచములో మరియు నిత్యత్వము కొరకు జనులను దీవించుటకు మనమిచ్చే దశమ భాగములను తండ్రి ఉపయోగించు విధమును గూర్చిన జ్ఞానమునుండి వచ్చును.

ఆయన నియమించిన సేవకుల ద్వారా, ఆయన దశమభాగములను గొప్ప శ్రద్ధతో వినియోగించును. దశమభాగము చెల్లించువారు ప్రభువు దేవాలయములను నిర్మించటానికి సహాయపడతారు, అక్కడ కుటుంబాలు శాశ్వతంగా బంధింపబడతాయి. దశమభాగము చెల్లించువారు ప్రతీచోట జనులకు సువార్తను పంపుటకు ఆయనకు సహాయపడతారు. ఆయన సేవకుల ద్వారా ఆయన స్వంత విధానములో ఆకలిని మరియు బాధను తగ్గించుటకు ఆయనకు సహాయపడతారు. దశమభాగము జనులను దీవించుటకు ఉపయోగపడింది కనుక ప్రేమ ఎలా వృద్ధిచెందిందో ఆ సేవకులు ఎవరైనా మీకు చెప్పగలరు. ఆవిధంగా విశ్వాసంగా దశమభాగము చెల్లించువారు కూడా చెప్పగలరు.

దశమభాగము పరిష్కారము భవిష్యత్తులో నెలలలో ఉన్నది. వారు పూర్తి దశమభాగమును చెల్లించువారని ఆయనకు ప్రకటించగల వారందరిపై దేవుడు క్రుమ్మరించు దీవెనలన్నిటి కొరకు అర్హులగుటకు సిద్ధపడుటకు మీరు మీ కుటుంబము ఇప్పుడే ప్రణాళిక చేసి సిద్ధపడుట ప్రారంభిస్తారని నేను ప్రార్థిస్తున్నాను.

**ఈ సందేశము నుండి బోధన**

- కొన్నిసార్లు ఒక నిర్దిష్టమైన సూత్రమును బోధించుటకు మేలైన విధానము దానిని రుజువు చేసి చూపించుట (*బోధన, గొప్ప పిలుపు కాదు* ([1999],164 చూడుము). పదవ భాగము దేనిని సూచిస్తుందో చేసి చూపించమని ఒక కుటుంబ సభ్యుడిని అడుగుటకు ఆలోచించుము. అతడు లేక ఆమె 10 వస్తువుల నుండి ఒకటి వేరు చేయుట ద్వారా చేసి చూపగలరు. ముగించుటకు, ఒక దశమభాగము కాగితమును ఎలా పూర్తి చేయాలో చూపమని ఒక కుటుంబ సభ్యుని అడుగుటను పరిగణించుము.
- "మీరు బోధించువారు పాల్గొనినప్పుడు ఒకరి నుండి ఒకరు లబ్దిపొందుతారు" (*బోధన, గొప్ప పిలుపు కాదు* ([1999], 63 చూడుము). "నిత్య జీవపు వరమును పొందటానికి మనము అనుభూతి చెందవలసిన దానిని అనుభూతి చెందుము" అను వాఖ్యానము ద్వారా అధ్యక్షులు ఐరింగ్ యొక్క ఉద్దేశ్యమేమిటని వారు నమ్ముచున్నారో చెప్పమని కుటుంబ సభ్యులను అడుగుము. దశమభాగము చెల్లించుట దేవుని దీవెనలను పొందటానికి మనము భావించవలసిన దానిని భావించటానికి సిద్ధపరచు మూడు విధానలను చర్చించుటను పరిగణించుము.

యువత

## తగినంత డబ్బు

**ఫాబియానో డాస్ సాంటోస్ డా సిల్వా చేత**

నాకు 17 సంవత్సరాలప్పుడు నేను మిషనరీలను కలిసాను. ఆ సమయమందు మా పెద్దన్నయ్య మరియు నేను కలిసి ఉన్నాము. ఆ సంవత్సరము ముందు మా అమ్మ చనిపోయింది మరియు జీవితము దుర్భరమైనది. మిషనరీలు నాకు బోధించినప్పుడు, నేనెల్లప్పుడు వెదికినదే ఈ సంఘమని నేను చూడగలిగాను. కాని నా స్నేహితుల ప్రభావము ఆదివారము సంఘానికి వెళ్ళకుండా నన్ను ఆపివేసింది.

ఒకసారి నేను వారములో ఒక సంఘ ప్రోత్సాహకార్యక్రమానికి వెళ్ళాను. యౌవనులందరు నవ్వుతూ ఆడుతూ ఉండుట చూచుట నాకు గొప్ప సంతోషాన్ని కలిగించింది. యువతతో ఉన్న మిషనరీలు, సువార్త పాఠమును నాకు బోధించటానికి అవకాశాన్ని

తీసుకొన్నారు, మరియు నేను బాప్తీస్మము తీసుకోవటానికి తీర్మానించుకొనుటను బట్టి నేను చాలా సంతోషించాను.

కాని నేను సంఘములో చేరిన తరువాత, ఆ నగరపు భాగములో నేను ఏకైక సంఘ సభ్యుడను మరియు సమావేశ గృహము నుండి దూరంగా నివసించాను. సభ్యులు కాని నా స్నేహితులు ఇక నన్ను పట్టించుకోలేదు. నేను ఒంటరిగా విడవబడినప్పుడు, నేను ప్రార్థించాను మరియు ప్రభువు యొక్క ప్రేమను అనుభూతిచెందాను.

ప్రతి నెల, నేను మా అమ్మ విడిచిన డబ్బు నుండి స్వల్ప మొత్తమును పొందాను. అంత తక్కువ మొత్తముతో నన్ను పోషించుకోవటం కష్టమైనది. కాని నేను విధేయతగా ఉండాలని తీర్మానించాను. నేను దశమభాగము చెల్లించాను, సెమినరీ మరియు ఆదివారపు సమావేశాలకు ప్రయాణానికి కూడ చెల్లించాల్సి వచ్చెను. ఎలాగో నేను గ్రహించలేదు, కాని నెల చివరలో, అన్నీ చేయటానికి నాకు తగినంత డబ్బు ఉండేది.

దశమభాగము చెల్లించుట ద్వారా నేను దీవించబడ్డానని నేనెరుగుదును. ఈ ఆజ్ఞకు లోబడుట నేను బలమైన సాక్ష్యమును పొందటానికి, మిషను సేవ చేయటానికి, మరియు దీవెనలు గుర్తించటానికి నాకు సహాయపడింది, ఆవిధంగా నేను సవాళ్ళను ఎదుర్కొను క్రొత్త సభ్యులను బలపరచగలను.

పిల్లలు

## నేను దశమభాగము చెల్లించగలను

దశమభాగము చెల్లించుట అనగా మనము సంపాదించే దానిలో 10 శాతమును ప్రభువుకు ఇచ్చుట. ముగ్గురు పిల్లలు వేర్వేరు పనులను చేయుట ఊహించండి. ఒకరు 1 డా, మరొకరు 2 డా, మరియు మూడవ బిడ్డ 3 డాలర్లు సంపాదిస్తున్నారని ఊహించుము. ప్రతి బిడ్డకు దశమభాగము ఎంతో వ్రాయుము.

అదనపు ప్రశ్న: ఈ దశమభాగము చెల్లించువారిలో ఎవరు ఎక్కువ దీవెనలు పొందుతారు? (సూచన: అధ్యక్షులు ఐరింగ్ సందేశములో చివరి పేరాను చూడుము.)

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశంలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10.
Translation of *First Presidency Message, June 2011*, ప్రథమ అధ్యక్షత్వ సందేశము యొక్క అనువాదము. Telugu 09766 421

విశ్వాసము
కుటుంబము • ఉపశమనము

# భౌతికంగా తనపై తాను ఆధారపడుట ద్వారా కుటుంబాలను బలపరచుట

ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించే సహోదరీలతో తగినవిధంగా దీనిని చర్చించుము. మీ సహోదరీలను బలపరిచేందుకు మరియు మీ స్వంత జీవితంలో ఉపశమన సమాజాన్ని ఒక క్రియాశీలక భాగంగా చేయడానికి మీకు సహాయపడేందుకు ప్రశ్నలను ఉపయోగించుము.

మనకు మరియు మన కుటుంబాల కొరకు శ్రద్ధ తీసుకొను సామర్ధ్యము—తనపై తాను ఆధారపడుటను వృద్ధి చేయుట ప్రతి సహోదరి యొక్క బాధ్యత. మనము పనిని ప్రేమించుట నేర్చుకొనినప్పుడు, మన కొరకు సమకూర్చుకోవటానికి మేలైన విధానాలను కనుగొనుటకు మనము ప్రేరేపణను వెదకినప్పుడు, మరియు ప్రధాన అవసరతలను తీర్చుకోవటానికి కుటుంబ సభ్యులతో మనము పని చేసినప్పుడు, మనము తనపై తాను ఆధారపడు వారమవుతాము.

మనము తనపై తాను ఆధారపడు వారిగా ఉన్నప్పుడు, సమస్యల కొరకు మరియు తప్పించుకొనుటకు సిద్ధపడుటకు మన దీవెనలను మరియు వనరులను మనము ఉపయోగిస్తాము. అయినను, తప్పనిసరిగా వచ్చు సవాళ్ళను విశ్వాసముతో ఎదుర్కొనుటకు ధైర్యము కొరకు మనము ప్రార్థించినప్పుడు తనపై తాను ఆధారపడుట హెచ్చించబడును. తనపై తాను ఆధారపడుట ఇతరుల కొరకు శ్రద్ధ తీసుకొనుటకు మన నిబంధనను పాటించుటకు కూడ మనకు సాధ్యపరచును.

ఉపశమన సమాజములో, మనము తనపై తాను ఆధారపడుట నియమములు మరియు నైపుణ్యములు బోధింపబడ్డాము. సహోదరీలు బడ్జెట్టు చేయుట, అప్పులను తీర్చుట, ఉద్యోగ అర్హతలు, లేఖనములు, మరియు సువార్త, చదువుట మరియు నేర్చుకొనుటను ఇతరులకు బోధించుట, సాంకేతిక విద్య, శారీరక ఆరోగ్యము, తగిన ఆరోగ్యము, చెడు వ్యసనము నివారణ మరియు బాగుపడుట, సామాజిక మరియు మానసిక ఆరోగ్యము, వ్యాధి నివారణ, తోట పని, ఆహార ఉత్పత్తి మరియు నిల్వ, అత్యవసర సిద్ధపాటు, మరియు తనపై తాను ఆధారపడు వారగుటకు సహాయపడు అనేక ఇతర విషయాలను నేర్చుకొంటారు.[1]

ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షురాలు జూలీ బి. బెక్ ఇలా వివరిస్తున్నారు, “మనకు మరియు ఇతరులకు సమకూర్చుకొనుట మనము ప్రభువైన యేసు క్రీస్తు యొక్క శిష్యులమని రుజువు చేయును. . . . గత సంవత్సరము మా (అత్తగారు) చనిపోయినప్పుడు, ఆమె తనపై తాను ఆధారపడు జీవితమునకు నిదర్శమును విడిచి వెళ్ళింది. ఆమె ప్రస్తుతము చెల్లు దేవాలయపు సిఫారసును మరియు బాగా ఉపయోగించిన లేఖనములను మరియు సువార్త అధ్యయనము యొక్క చిన్నిపుస్తకమును కలిగియుండెను. ఆమె వేల కొలది భోజనాలను సిద్ధపరచిన కుండలు, గిన్నెలు, మరియు పాత్రలను మేము ప్రియముగా పంచుకొన్నాము. ఆమె పాత బట్టలతో చేసిన కంబళ్ళు మాకు వదిలారు. ఆమె పాత సామెతనందు నమ్మేది, ‘దానిని ఉపయోగించు, దానిని ధరించు, దానిని చేయటానికి తయారు చేయ్యి, లేక లేకుండా చేయ్యి.’ ఆమె పెంచి దాచిన, మరియు నిల్వ చేసిన ఆహార సరఫరాను మేము చూసాము. ఆమె తన చిన్న లెక్కల పుస్తకాలలో అనేక సంవత్సరాలుగా నమ్మకంగా వ్రాసిన ఖర్చులు ప్రత్యేకంగా హత్తుకున్నాయి. ఆమె పొదుపుగా జీవించింది కనుక, ఆమె అత్యవసరాల కొరకు కొంత డబ్బును దాచింది మరియు ఆమె అప్పు చేయలేదు! మరిముఖ్యంగా, ఆమె తన విశ్వసనీయమైన జీవితమందు తాను సంపాదించిన నైపుణ్యములను అనేకమంది ఇతరులకు నేర్పింది మరియు ప్రేరేపించింది.”[2]

### *లేఖనముల నుండి*

యోహాను 13:34–35; 1 యాకోబు 1:27; మోషైయ 4:26; సిద్ధాంతము మరియు నిబంధనలు 29:34–35; 38:30; 44:6

### *మన చరిత్ర నుండి*

ఉపశమన సమాజ సహోదరీలు ఆత్మలను భౌతికంగా మరియు ఆత్మీయంగా రక్షించు కార్యములో ఎల్లప్పుడు పాల్గొన్నారు. ప్రతి వారము నావూలోని స్త్రీ ఉపశమన సమాజము కలుసుకొనినప్పుడు, అవసరతలో ఉన్న జనుల గురించి సహోదరీలు తెలియజేసారు. అవసరతలో ఉన్న వారికి ఉపశమన కలిగించుటకు డబ్బు, వస్తువులు, ప్రతిభలు, మరియు సమయము విరాళములు ఇవ్వబడ్డాయి. బాధలో ఉన్నవారికి

ఉపశమనమును కలిగించు ప్రధాన కార్యము తరములు గుండా ఉపశమన సమాజము యొక్క కార్యముగా ఉండుట కొనసాగింది.

పరిశుద్ధులు సాల్ట్‌లేక్ వేలీకి చేరినప్పుడు, అధ్యక్షులు బ్రిగమ్ యంగ్ (1801–77) అవసరతలో ఉన్న వారికి సహాయపడమని మరియు తమను తాము శ్రద్ధ తీసుకొనుటకు అనుమతించు నైపుణ్యాలను నేర్చుకోమని సహోదరీలకు ఉపదేశించారు. “మిమ్మును మీరు ఆదుకొనుట నేర్చుకోండి; ధాన్యము మరియు పిండిని కూర్చుకొనుము మరియు కొరతగా ఉన్న రోజుకు వ్యతిరేకంగా దానిని దాయుము,”[3] అని ఆయన అన్నారు. యాజకత్వము యొక్క నడిపింపు క్రింద, ఉపశమన సమాజము తనపై తాను ఆధారపడుటను, కుటుంబమును కాపాడుకొనుటను బోధించును, వ్యక్తిగత నీతిని ప్రోత్సహించుటను మరియు క్రీస్తు యొక్క శుద్ధమైన ప్రేమ దాతృత్వపు చర్యలను ప్రోత్సహించుటను కొనసాగించును.

**వివరణలు**

1. See *Handbook 2: Administering the Church* (2010), 9.4.2.
2. Julie B. Beck, “The Welfare Responsibilities of the Relief Society President,” *Basic Principles of Welfare and Self-Reliance* (2009), 6.
3. *Teachings of Presidents of the Church: Brigham Young* (1997), 231.

1. నా సహోదరీలు మరియు వారి కుటుంబాలు భౌతికంగా తనపై తాను ఆధారపడుటను మెరుగుపరచుకొనుటకు నేనేవిధంగా సహాయపడగలను?
2. భౌతికంగా తనపై తాను ఆధారపడుటను నేనేలా మెరుగుపరచుకొనగలను?

ఎక్కువ సమాచారము కొరకు www.reliefsociety.lds.org వెళ్ళుము.

© 2011 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. యు ఎస్ ఎ నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/10. అనువాద ఆమోదము: 6/10. జూన్ 2011, దర్శించి బోధించు సందేశము యొక్క అనువాదము. Translation of *Visiting Teaching Message, June 2011* Telugu 09766 421